నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
28 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**హవిష్యూర్**

దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి 'హెపటైటిస్ ఎ' టీకా హవిష్యూర్‌ను హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ (ఐఐఎల్) జనవరి 19న ఆవిష్కరించింది. క్లినికల్ పరీక్షల్లో ఈ టీకా సురక్షితం, సమర్థవంతమైనదిగా నిరూపితమైందని ఐఐఎల్ ఎండీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. ఏడాదికి పైగా వయసున్నవారు హవిష్యూర్ మొదటి డోసును తీసుకోవచ్చు. మొదటి డోసు తీసుకున్న ఆరు నెలల తర్వాత రెండో డోస్ తీసుకోవాలి.

# గ్రీడ్ గేమ్, పొలిటికల్ పాపులిజం ఏ ఉద్యమ నినాదం?




**1. అమెరికన్ రచయిత రేచల్ కార్సన్ 1962లో రచించిన ఏ గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు ప్రేరణగా నిలిచింది?**
1) ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్
2) సైలెంట్ స్ప్రింగ్
3) ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్
4) ఎన్విరాన్‌మెంట్ ఎన్‌హాన్స్‌మెంట్

**2. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. అడవుల రక్షణే ప్రధాన లక్ష్యంగా రాజస్థాన్‌లోని చమోలి జిల్లాలో 1973లో చిప్కో ఉద్యమం జరిగింది
బి. నర్మదా నదిపై మధ్యప్రదేశ్‌లో 1961 నుంచి నిర్మాణంలో ఉన్న సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్, నర్మదా సాగర్ డ్యామ్‌ల నిర్మాణం వల్ల లక్షలాది మంది గిరిజనులు నిరాశ్రయులయ్యారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**3. చిప్కో ఉద్యమాన్ని పోలిన ఉద్యమం ఏది?**
1) అప్పికో ఉద్యమం
2) దండకారణ్య ఉద్యమం
3) రామదండు ఉద్యమం
4) అటవీ సంరక్షణ ఉద్యమం

**4. జార్ఖండ్‌లోని సింగ్‌భం జిల్లాలో సహజంగా ఉన్న సాల్ వృక్షాల స్థానంలో వాణిజ్యపరమైన టేకు వృక్షాలను పెంచాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం?**
1) జంగిల్ బచావో ఉద్యమం
2) జంగిల్, జల్ ఉద్యమం
3) జంగిల్ మకావో ఉద్యమం
4) జంగిల్ లాయిడ్ ఉద్యమం

**5. జంగిల్ బచావో ఉద్యమ నినాదం?**
1) ఏ గ్రీడ్ గేమ్, పొలిటికల్ పాపులిజం
2) ఏ గ్రీడ్ గేమ్, ఎకనామికల్ పాపులిజం
3) ఏ గ్రీడ్ గేమ్, సోషల్ పాపులిజం
4) ఏ గ్రీడ్ గేమ్, రిలీజియన్స్ పాపులిజం

**6. ఏ ఉద్యమం ప్రభావంతో పశ్చిమ బెంగాల్‌లో నెలకొల్పాలనుకున్న టాటా నానో ఫ్యాక్టరీ 2008లో గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతానికి తరలించారు?**
1) అడవుల పరిరక్షణ ఉద్యమం
2) వ్యవసాయ భూమి పరిరక్షణ ఉద్యమం
3) జల వనరుల పరిరక్షణ ఉద్యమం
4) పర్యావరణ పరిరక్షణ ఉద్యమం

**7. ఒడిశాలో నెలకొల్పాలనుకున్న ఏ కంపెనీకి వ్యతిరేకంగా గిరిజనులు వారి తెగ దైవమైన అవతార్ పేరుతో పర్యావరణ పరిరక్షణ గిరిజన జీవన భద్రత లక్ష్యంతో ఉద్యమాన్ని చేపట్టారు?**
1) రిలయన్స్ కంపెనీ
2) టాటా కంపెనీ
3) వేదాంత్ కంపెనీ
4) బిర్లా ఆదిత్య కంపెనీ

**8. సింధూ నది పరీవాహక ప్రాంతం, పంజాబ్, రాజస్థాన్‌లలో విస్తరించిన థార్ ఎడారి ప్రాంతంలోని జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించే లక్ష్యంతో 29 అంశాల ప్రాతిపదికన మత గురువైన శ్రీ జంబేశ్వర్ ప్రారంభించిన పర్యావరణ ఉద్యమం?**
1) థార్ పరిరక్షణ ఉద్యమం
2) సింధూ పరిరక్షణ ఉద్యమం
3) బీస్ నౌ ఉద్యమం
4) తీస్ నౌ ఉద్యమం

**9. అమెరికా ఆధారిత పెస్టిసైడ్ కంపెనీ యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ సంస్థ నుంచి మిథైల్ ఐసోసైనేడ్ లీకేజీ వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన భోపాల్ దుర్ఘటన జరిగిన రోజు?**
1) 1984, డిసెంబర్ 3
2) 1984, డిసెంబర్ 4
3) 1983, డిసెంబర్ 3
4) 1983, డిసెంబర్ 4

**10. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. జీవవైవిధ్య సంరక్షణ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో వందనా శివ నాయకత్వంలో నవధాన్య అనే స్వచ్ఛంద సేవా సంస్థ 1982లో నవధాన్య ఉద్యమాన్ని ప్రారంభించింది
బి. నవధాన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 50కి పైగా విత్తన నిల్వల బ్యాంకులను స్థాపించారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

**11. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలిచే రాజేంద్ర సింగ్‌కు 2015లో స్టాక్‌హోం వాటర్ ప్రైజ్ అవార్డు లభించింది
బి. బర్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలిచే అన్నా హజారే బుక్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్ అనే గ్రంథాన్ని రచించాడు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

**12. జతపర్చండి.**

| పర్యావరణ వాదులు | ప్రత్యేకతలు |
|---|---|
| ఎ. జస్టిస్ కుల్‌దీప్ సింగ్ | 1. వన్య జాతి జంతువుల సంరక్షణ |
| బి. సలీం అలీ | 2. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ |
| సి. సునీతా నారాయణ్ | 3. గ్రీన్ జడ్జ్ |
| డి. మేనకాగాంధీ | 4. పక్షుల శాస్త్రవేత్త |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**13. గంగా ప్రక్షాళన కార్యక్రమం 1985లో ప్రారంభమవగా నమామి గంగా యోజన కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైంది?**
1) 2014 2) 2015
3) 2016 4) 2017

**14. తప్పుగా పేర్కొన్న అంశాన్ని గుర్తించండి?**
1) రాజేంద్ర సింగ్- అర్ధచంద్రాకార చెక్‌డ్యాంలు (జోహడ్, రాజస్థాన్)
2) అన్నా హజారే- వాటర్‌షెడ్ (జోధ్‌పూర్, రాజస్థాన్)
3) సునీతానారాయణ్- తాగునీటి ఉద్యమం (ఢిల్లీ)
4) మాధవ్ ప్రియదాస్- జలమందిర్ ఉద్యమం (గుజరాత్)

**15. తప్పుగా పేర్కొన్న అంశాన్ని గుర్తించండి?**
1) కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు వ్యతిరేకంగా తమిళనాడులో ఉద్యమం జరిగింది
2) ఒడిశా ప్రభుత్వం, టాటా గ్రూపు చేపట్టిన వాణిజ్య విధానానికి వ్యతిరేకంగా చిల్కా బచావో ఆందోళన్ జరిగింది
3) రాతి మందిరాలకు బదులు జల మందిరాలను నిర్మించాలని గుజరాత్‌లో జలమందిర్ ఉద్యమం జరిగింది
4) నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ రహిత మంచి నీటిని అందించాలన్న డిమాండ్‌తో జలసాధన సమితిని దుశ్చర్ల ఆదినారాయణ స్థాపించాడు

**16. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. జానా ఎవరెట్ స్త్రీ వాద సిద్ధాంతాల ఆధారంగా మహిళా ఉద్యమాలను కార్పొరేట్ స్త్రీవాదం, ఉదారవాద స్త్రీవాదం రూపంలో వివరించారు
బి. కార్పొరేట్ స్త్రీవాదం ప్రకారం రాజకీయ రంగంలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఉండాలి. ఉదారవాద స్త్రీవాదం ప్రకారం స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఉండాలి
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

**17. మార్క్సిస్ట్-మావోయిస్ట్ తాత్విక సిద్ధాంత ప్రాతిపదికన 1974లో హైదరాబాద్‌లో స్థాపించిన సంస్థ?**
1) రాడికల్ మహిళా సమాఖ్య
2) ప్రగతిశీల మహిళా సమాఖ్య
3) ప్రగతిశీల రాడికల్ సమాఖ్య
4) రాడికల్ ప్రగతిశీల మహిళా సమాఖ్య

**18. కార్ల్ మార్క్స్, అంబేద్కర్ భావజాలంతో స్థాపించిన లింగపరమైన, కులపరమైన, వర్గపరమైన వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంస్థ?**
1) మహిళా సమతా సైనిక్ దళ్
2) మహిళా స్వశక్తి సైనిక్ దళ్
3) మహిళా సమృద్ధి సైనిక్ దళ్
4) మహిళా శక్తి సైనిక్ దళ్

**19. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. లింగపరమైన సమానత్వంపై 2015లో తిరువనంతపురంలో అంతర్జాతీయ సదస్సు జరిగింది
బి. దేశంలో మహిళల హక్కుల కోసం 1980లో బొంబాయిలో మొదటి సదస్సు జరిగింది
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

**20. కింది అంశాలు, సంవత్సరాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. దేశంలో మహిళలకు మొదటిసారి ఓటు హక్కును కల్పించడం | 1. 1935 |
| బి. అంతర్జాతీయ మహిళా సంవత్సరం | 2. 1919 |
| సి. దేశంలో ఎన్నికల్లో మహిళలు పోటీ చేయడానికి అర్హత లభించిన సంవత్సరం | 3. 1975 |
| డి. దేశంలో మొదటి మహిళా యూనివర్సిటీని స్థాపించిన సంవత్సరం | 4. 1916 |

1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-3, బి-4, సి-3, డి-1
3) ఎ-2, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**21. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం పాశ్చాత్య విద్యను ఒక బోధనా అంశంగా చేరుస్తూ 1825లో వేదాంత కళాశాలను ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) కలకత్తా 2) బొంబాయి
3) మద్రాస్ 4) ఢిల్లీ

**22. జీవశాస్త్ర పరంగా ఉన్న స్త్రీ పురుష వైవిధ్యం శ్రమ దోపిడీకి కారణమని పేర్కొన్నవారు?**
1) ఏంగెల్స్ 2) కార్ల్ మార్క్స్
3) మావో
4) రాజా రామ్మోహన్ రాయ్

**23. రష్యా, క్యూబా, తూర్పు ఐరోపా వంటి సామ్యవాద దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థకు లింగపరమైన వివక్షకు సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా మహిళలు చేసిన ఉద్యమాలు?**
1) మహిళా విముక్తి ఉద్యమాలు
2) సామ్యవాద మహిళా విమోచన ఉద్యమాలు
3) మార్క్సిస్ట్ మహిళా విమోచన ఉద్యమాలు
4) రాడికల్ మహిళా విమోచన ఉద్యమాలు

**24. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం నవంబర్ 25న మహిళలపై హింసా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకోవాలని తీర్మానించింది
బి. ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు మహిళల రక్షణ పక్షంగా జరుపుకొంటున్నారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

**25. విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు (1997) ఏ అంశానికి సంబంధించింది?**
1) మహిళలకు కనీస ఉపాధిని కల్పించిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది
2) పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధం
3) పని ప్రదేశాల్లో మహిళలకు కనీస సదుపాయాల కల్పన
4) మహిళలకు కనీస వేతనం అందించడం

**26. పండిత రమాబాయి స్థాపించిన సంస్థ?**
1) శారదా సదన్
2) ఆర్య మహిళా సమాజ్
3) హిందూ లేడీస్ క్లబ్
4) పైవన్నీ

**27. క్రైస్తవ మిషనరీల సంస్థలు కలకత్తాలో బాలికల సొసైటీని ఎప్పుడు ఏర్పాటు చేశాయి?**
1) 1919 2) 1920
3) 1921 4) 1922

**28. మహిళా ఉద్యమాల లక్ష్యం కానిది?**
1) లింగపరమైన అసమానత కోసం పోరాడటం
2) పురుషాధిక్యతకు వ్యతిరేకంగా పోరాడటం
3) మహిళలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడం
4) మహిళా సాధికారతను సాధించడం

**29. శారదా చట్టం 1929 ప్రకారం మహిళలకు కనీస వివాహ వయస్సు?**
1) 14 2) 15
3) 16 4) 18

**30. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
ఎ. మహిళలు పర్యావరణ ఉద్యమాల్లో క్రియాశీలంగా పాల్గొనడాన్ని ఎకో ఫెమినిజం అంటారు
బి. దేశంలో స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనాన్ని కల్పిస్తూ 1976లో చట్టాన్ని రూపొందించారు
సి. మహిళల సమస్యలపై పోరాడుతున్న అభ్యుదయ మహిళల సంఘం 'మహిళా విముక్తి' అనే పత్రికను నిర్వహిస్తుంది
డి. మహిళలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా 2018లో మీ టూ (Mee Too) ఉద్యమం జరిగింది
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
3) ఎ సరైనది, బి, సి, డి తప్పు
4) ఎ, బి, సి, డి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-1, | 4-1, |
| 5-1, | 6-2, | 7-3, | 8-3, |
| 9-1, | 10-3, | 11-1, | 12-2, |
| 13-2, | 14-2, | 15-4, | 16-4, |
| 17-2, | 18-1, | 19-3, | 20-4, |
| 21-1, | 22-2, | 23-2, | 24-3, |
| 25-2, | 26-4, | 27-1, | 28-1, |
| 29-1, | 30-4. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

